
31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
గురువారం 21 మే 2026 పేజీలు : 8

## వైభవంగా 'సరస్వతీ అంత్య పుష్కరాలు'





**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి మే 20 :** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతీ నది అంత్య పుష్కరాలు మే 21 (గురువారం) నుండి జూన్ 1వ తేదీ వరకు 12 రోజుల పాటు వైభవంగా జరగనున్నాయి. పుష్కరాల తొలిరోజైన మే 21న తెల్లవారుజామున 5.43 గంటలకు కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామిజీ తొలి పుణ్యస్నానం ఆచరించి ఈ వేడుకలను లాంఛనంగా ప్రారంభిస్తారు. అదే రోజు సాయంత్రం రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పుష్కర స్నానం చేయనున్నారు. 12 రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం హోమాలు, సాయంత్రం హారతి, తెప్పోత్సవంతో పాటు పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ పుష్కరాలకు దాదాపు 30 నుండి 40 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వం రూ. 30.63 కోట్ల నిధులతో పకడ్బందీ ఏర్పాట్లు చేసింది.వేసవి తీవ్రత దృష్ట్యా ఘాట్ల వద్ద చలువ పందిళ్లు, క్వయర్ మ్యాట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. భక్తుల రవాణా కోసం 90 షటిల్ బస్సులను సర్వీసులను నడుపుతున్నారు.ఎలాంటి ప్రమాదాలు జరగకుండా 100 మంది గజ ఈతగాళ్లను, రెస్క్యూ బృందాలను రంగంలోకి దించారు. భద్రత పర్యవేక్షణ కోసం 200 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. భక్తుల కోసం 300 మంది సిబ్బందితో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్మించారు.245 ఎకరాల విస్తీర్ణంలో 23 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ సదుపాయాన్ని, కొత్త బీటీ రోడ్లను నిర్మించారు.అదనంగా, ఈ క్షేత్రంలో రూ. 120 కోట్లతో నిర్మించిన నాగేంద్ర స్వామి దేవాలయం, మ్యూజియం భక్తులను ఆకట్టుకోనున్నాయి. ప్రతిరోజూ ఒక ప్రముఖ పీఠానికి చెందిన స్వామిజీలు ఈ పుష్కరాల్లో పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించనున్నారు.

## కోనేరులో పడి
# ముగ్గురు చిన్నారులు మృతి

-జగిత్యాల జిల్లాలో
హృదయ విదారక ఘటన



చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 20 : జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండపూర్ గ్రామంలో ఆటలాడుకుంటూ వెళ్లిన చిన్నారులు ప్రమాదవశాత్తు కోనేరులో పడి ప్రాణాలు కోల్పోయారు. కొండపూర్ గ్రామానికి చెందిన మనవిత్ (10), మనస్విని (9), షర్వింద్ (7) అనే ముగ్గురు చిన్నారులు బుధవారం ఆడుకోవడానికి బయటకు వెళ్లారు. ఈ క్రమంలో గ్రామంలోని శివగంగా ఆల యం కోనేరు సమీపంలోకి వెళ్లిన చిన్నా రులు ప్రమాదవశాత్తు అందులో పడిపో యారు. లోతు ఎక్కువగా ఉండటంతో నీటి నుంచి బయటకు రాలేక ఊపిరాడ క ముగ్గురు నీటిలోనే ప్రాణాలు విడిచారు.

**ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు..**

చిన్నారులు కోనేరులో పడిపోయిన విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఆ వెంటనే మేడిపల్లి పోలీ సులు గాలించి చిన్నారుల మృతదేహా లను వెలికితీశారు. ముక్కుపచ్చలారని చిన్నారుల శవాలను చూసి తల్లిదం డ్రులు, బంధువులు విలపిస్తున్నారు.

## రిజిస్ట్రేషన్ కోసం
# వచ్చిన వారి ఆందోళన

- ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 వరకు వేచి చూసినా పూర్తి కాని రిజిస్ట్రేషన్లు
- 48 స్లాట్లు బుక్ కావడంతో కార్యాలయంలో తీవ్ర రద్దీ
- జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రజల అవస్థలు
- బ్రోకర్ల వ్యవస్థపై చర్యలు తీసుకోవాలని ప్రజల ఆందోళన





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 20:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారి ఆందోళన చేపట్టారు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 వరకు వేచి చూసినా రిజిస్ట్రేషన్లు పూర్తి కాకపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం 48 స్లాట్లు బుక్ కావడంతో కార్యాలయంలో తీవ్ర రద్దీ నెలకొంది. కార్యాలయంలో కేవలం ముగ్గురు సిబ్బందితోనే పనులు కొనసాగించడంతో రిజిస్ట్రేషన్లు ప్రక్రియ ఆలస్యమవుతుంది. సిబ్బంది కొరతతో బ్రోకర్ల హవా పెరిగిందని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. సంతకాలు, డాక్యుమెంట్, ఈ సిగ్నిచర్ ప్రక్రియల్లో బ్రోకర్ల జోక్యం చేసుకుంటున్నారని ఆరోపణలున్నాయి. జగిత్యాల ఎస్ఆర్వో సుజాత ఆలస్యంగా వచ్చి సాయంత్రం 4 గంటలకే వెళ్లిపోవడంతో రిజిస్ట్రేషన్లు సమయానికి పూర్తి కావడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజలు అధికారుల నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకొకపోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. గర్భిణీలు, చిన్నపిల్లలతో వచ్చిన మహిళలు గంటల తరబడి నిరీక్షించవలసి వస్తుందని, రిజిస్ట్రేషన్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు. హవా పెరిగిందని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. సంతకాలు, డాక్యుమెంట్, ఈ సిగ్నిచర్ ప్రక్రియల్లోఏ బ్రోకర్ల జోక్యం చేసుకుంటున్నారని ఆరోపణలున్నాయి. జగిత్యాల ఎస్ఆర్వో సుజాత ఆలస్యంగా వచ్చి సాయంత్రం 4 గంటలకే వెళ్లిపోవడంతో రిజిస్ట్రేషన్లు సమయానికి పూర్తి కావడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజలు అధికారుల నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకొకపోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. గర్భిణీలు, చిన్నపిల్లలతో వచ్చిన మహిళలు గంటల తరబడి నిరీక్షించవలసి వస్తుందని, రిజిస్ట్రేషన్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్
# విధి విధానాలు ప్రకటించాలి

- తనపై కోపంతో విద్యాలయాల ఏర్పాటులో నిర్లక్ష్యం చేయవద్దు
- బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 20 :** సీఎం రేవంత్ రెడ్డి ఇంటిగ్రేటెడ్ స్కూల్ విధి విధానాలు ప్రకటించాలని, తనపై కోపంతో జగిత్యాలలో విద్యాలయాల ఏర్పాటులో నిర్లక్ష్యం చేయవద్దని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్రెడ్డి అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి, జడ్పీ మాజీ ఛైర్పర్సన్ దావ వసంతతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ ఆలోచనకు అనుగుణంగా కేసిఆర్ విద్య, వైద్యానికి ప్రాధాన్యం ఇచ్చేందుకు అన్ని వర్గాల ప్రజలకు రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరు చేశారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు 296 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉంటే, తెలంగాణ ఏర్పాటు తర్వాత 613 రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. రెండున్నరేళ్ల కాలం గడుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి రెసిడెన్షియల్ స్కూళ్లకు శాశ్వత భవనాలు ఏర్పాటుచేయాలని ఆలోచన కూడా చేయలేదని, కేసిఆర్ నూతన జిల్లాలు ఏర్పాటు -2లో

## బుగ్గారం మండల

## కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఏర్పాటు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 20 :** బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నగునూరి నర్సగౌడ్, జనరల్ సెక్రటరీగా మద్దునూర్ మాజీ సర్పంచ్ బత్తుల తిరుపతి నియమితుల య్యారు. ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజెంగి నందయ్య వారికి నియామక పత్రాలు బుధవారం అందజేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈ నియామకాలు జరిగాయని నందయ్య తెలిపారు. పార్టీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల్లో గెలుపునకు అందరినీ కలుపుకొని కృషి చేయాలని నూతన కార్యవర్గానికి సూచించారు.

## నిందితునికి ఆరు నెలల జైలుశిక్ష

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 20 :** జగిత్యాల జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాద కేసులో నిందితునికి 6నెలల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.500 జరిమానా విధిస్తూ కోరుట్ల కోర్టు న్యాయమూర్తి పావని బుధవారం తీర్పు వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోరుట్ల మండలానికి చెందిన ఆకుల బోజన్న తన మనుమరాలు ధరిణి(5)తో కలిసి 2019 ఫిబ్రవరి 19న పైడిమడుగు గ్రామం నుండి టివిఎస్ ఎక్సెల్ వాహనంపై తిరిగి వస్తున్న క్రమంలో కల్లూరు వైపు నుండి కోరుట్ల వైపు వస్తున్న టిఎస్02ఈ హెచ్2595 నంబర్ గల ట్రాక్టర్ను పోగుల భూమయ్య అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి టివిఎస్ ఎకఎల్ను ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో బోజన్నకు గాయాలు కాగా,చిన్నారి ధరిణి తలకు తీవ్ర గాయాలు కావడంతో ఘటనాస్థలంలోనే మృతి చెందింది. ఈ ఘటనపై బాలిక తండ్రి ఆకుల నరేష్ కోరుట్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితుడి పై చార్జిషీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన కోరుట్ల జెఎఫ్ సిఎం న్యాయమూర్తి పావని సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితుడు పోగుల భూమయ్యను దోషిగా తేల్చి 6 నెలల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.500 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

## జీవితంపై విరక్తి చెంది యువతి ఆత్మహత్య



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 20 :** ధర్మపురి మండలంలోని బోదరి నక్కల చెరువు గూడెంకు చెందిన మారినేని రమ్య(21) అనే యువతి. జీవితంపై విరక్తి చెంది తమ గుడిసె వద్ద గల వేపచెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోదరి నక్కల చెరువు గూడెంకు చెందిన లచ్చన్నకు ముగ్గురు కుమార్తెలుండగా, రెండవ కుమార్తె అయిన రమ్య ఇంటర్ వరకు చదివి, గ్రామపంచాయితీలో ప్రైవేట్గా ఆడిట్ ఉద్యోగం చేసి మానేసిందని తెలిపారు. గత ఆరు నెలల నుండి ఎవరితో సరిగా మాట్లాడకుంగా, ఒంటరిగా ఉంటుందని, జీవితంపై విరక్తి చెంది యువతి ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. మృతురాలి తండ్రి లచ్చన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధర్మపురి ఎస్ఐ జి.మహేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గర్భవతులు,బాలింతలకు

## పౌష్టికాహారం పంపిణీ చేసిన సర్పంచ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 20 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో అంబేద్కర్నగర్ అంగన్వాడి కేంద్రంలోని గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారం,పోషకాలు కలిగిన సరుకులను గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ పంపిణీ చేశారు.ప్రభుత్వం ద్వారా ఉచితంగా పంపిణీ అవుతున్న పోషకారాన్ని బాలింతలు,గర్భవతులు ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని ,చిన్న పిల్లలకు కూడా అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టిక ఆహారం ఇవ్వాలని సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అందే అనిత,చిన్నపిల్లల తల్లులు,బాలింతలు,గర్భవతులు పాల్గొన్నారు.

### ఇంటిగ్రేటెడ్ స్కూల్

# విధి విధానాలు ప్రకటించాలి

**మొదటి పేజీ తరువాయి....** చేసి ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల, అనుబంధంగా ఆస్పత్రులు మంజూరు చేశారని గుర్తు చేశారు. హైదరాబాద్ కు నలువైపుల నాలుగు టీమ్ ఆస్పత్రులు ఏర్పాటు చేశారని, గత ప్రభుత్వం ప్రారంభించిన పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి పై ఉందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ స్కూల్స్ లో వసతులు కల్పించకుండా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ తెర పైకి తీసుకు వచ్చారని, గతంలో కొనసాగుతున్న స్కూళ్లకు అనుగుణంగా యంగ్ ఇండియా స్కూల్స్ అదనంగా ఏర్పాటు చేస్తున్నారని భావిస్తే.. సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వడం లేదన్నారు. గతంలో కేసీఆర్ ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ స్కూళ్లు కొనసాగిస్తూ, యధావిధిగా వసతులు కల్పిస్తే ఎక్కడ కేసీఆర్ కు పేరు వస్తుందో అని వసతులు కల్పించడం లేదని ఆరోపించారు. మౌలిక సదుపాయాలు మెరుగు పర్చడానికి ఏవిధమైన చర్యలు చేపట్టలేదని, శాశ్వత భవనాలు నిర్మించకపోవడం పై ప్రజల్లో అనుమానాలు రేకెత్తుతున్నాయన్నారు. నిరుద్యోగులు నూతన ఉద్యోగాలు కల్పిస్తారని భావిస్తుంటే వెల్లడించడం లేదని, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ విధి విధానాలు ఏమిటి.. బోధన నియామకాలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. గత రెసిడెన్షియల్ స్కూళ్ళు యధావిధిగా కొనసాగిస్తూ, స్థానికంగా శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని, ఒక్కో పాఠశాల నిర్మాణం కోసం 200 కోట్ల చొప్పున 20 వేల కోట్లు వెచ్చిస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డి కనుసన్నల్లో కాంట్రాక్ట్ పనులు కొనసాగేలా, స్థానిక రెసిడెన్షియల్ పాఠశాలు నిర్మాణాలు చేపట్టకుండా రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని విమర్శించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ విధి విధానాలు ప్రకటించాలని, నియామకాలు ప్రక్రియ వెల్లడించాలని డిమాండ్ చేశారు. చల్లో కేంద్రీయ విద్యాలయానికి 5 ఎకరాలు అవసరమైతే 2 ఎకరాలు మాత్రమే కేటాయించారని, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల?్న కనీసం 20 ఎకరాలు అవసరం కాగా, 10 ఎకరాలు కేటాయించారన్నారు. జిల్లా కలెక్టర్, మంత్రి కూడా 20 ఎకరాలు కేటాయించాలని కోరితే 10 ఎకరాలు కేటాయించడం ఏమిటి ప్రశ్నించారు. ప్రభుత్వమే ఎమ్మెల్యే కనుసన్నల్లో నడుస్తుండగా, 10 ఎకరాలు కేటాయించడం ఏమిటని, రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేయాలని ఉందా లేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేకు పాలాభిషేకాలు చేయడం ఎందుకని, 20 ఎకరాలు అవసరం అయితే 10 ఎకరాలకు కుదించబడినందుకా అని నిలదీశారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ బాధ్యత తీసుకొని యంగ్ ఇండియా స్కూల్ కు 20 ఎకరాలు, కేంద్రీయ విద్యాలయానికి 5 ఎకరాలు కేటాయించాలన్నారు. చల్గల్ లో స్థలం కొరత లేదని, వ్యవసాయ ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయానికి స్థలం కేటాయించగా వ్యవసాయ పరిశోధనకు మరో 50 ఎకరాలు మిగిలి ఉంటుందని, జగిత్యాలలో ఉద్యానవన యూనివర్సిటీ అవసరం ఉందని, చల్గల్లో ఉద్యాన వన యూనివర్సిటీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, నాయకులు ప్రియాంక ప్రవీణ్, మున్నా, వెంకటేశ్వర రావు, నేహాల్, అవారి శివ కేసరి బాబు తదితరులు పాల్గొన్నారు.

### అమృత్ 2.0 పథకంతో పట్టణ ప్రజలకు

# తాగునీటి సమస్య పరిష్కారం



**చురకలు విలేకరి, రాయికల్, మే 20 :** రూ.15 కోట్ల 20 లక్షలతో నిర్మించ తలపెట్టిన అమృత్ 2.0 పథకంతో పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం రాయికల్ పట్టణంలో 3 కోట్ల14 లక్షలతో రాయికల్ పెద్ద చెరువు పునరుద్ధరణ పనులు,15 కోట్ల 20 లక్షలతో మంచి నీటి సరఫరా పనులకు శంకుస్థాపన, మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలో 20 లక్షలతో నిర్మించిన పల్లె దావకానాను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయికల్ పట్టణ ప్రజల తాగునీటి ఇబ్బందులు తొలగించడానికి నీటి సరఫరా పైప్ లైన్,16 లక్షల లీటర్ల ట్యాంకు నిర్మాణం తో పట్టణంలోని 25 వేల మంది ప్రజల తాగునీటి ఇబ్బంది తీరుతుందన్నారు. అమృత్ 2.0 ట్యాంక్ నిర్మాణానికి భూమి ఇవ్వడానికి సహకరించిన భూదాతలకు తాను అండగా ఉంటానని అన్నారు.ప్రజల డబ్బు ప్రజలకు అవసరమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడమే నిజమైన ప్రజాప్రతినిధుల పని అని అన్నారు. రాయికల్ మండల చెరువులు వేసవికాలంలో నీరు లేక భూగర్భ జలాలు లేక ప్రజలు తీవ్ర తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొనే వారిని భూగర్భ జలాల వృద్ధికి గతంలో తొందర్రావుపేట్ డి 52 కెనాల్ వద్ద తూము ఏర్పాటు చేసి రాయికల్,చేర్ల కొండాపూర్ నుండి బోర్నపల్లి, అటవీ గ్రామీణ ధావన్ పెల్లి వరకు చెరువులలో నీరు చేరి భూగర్భ జలాలు వృద్ధి చెంది త్రాగునీటి, సాగునీటి కొరత తీరిందన్నారు. ఇటిక్యాల్,బోర్నపల్లి, కొత్తపేట్ వాగుపై చెక్ డ్యాములు ఏర్పాటు చేశానని దీంతో భూగర్భ జలాలు మరింత వృద్ధి చెందాయని పేర్కొన్నారు.పట్టణంలో నీటి పైపు లైన్ వేసినప్పుడు అనేక సమస్యలు తలెత్తుతాయి అని వాటి పరిష్కారానికి అధికారులు,ప్రజాప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. రాయికల్ పట్టణ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు

# మరో నాలుగు రోజులు నిప్పుల కొలిమి

### వాతావరణ శాఖ హెచ్చరిక

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 20 :** రాష్ట్రంలో పలు జిల్లాల తోపాటు జగిత్యాల జిల్లాలో మండుతున్న ఎండల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండా లని వాతావరణశాఖ హెచ్చరిక జారిచే సింది. రాబోయే నాలుగు రోజులపాటు జిల్లాలో ఉష్నోగ్రతలు పెరగనున్న దృష్ట్యా ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 6గంటల వరకు ప్రజలు బయటకు రాకుండా ఇంటిలోనే సేదదీరాలని, అత్యవసర మైతే తప్ప బయటకు వెళ్ళరాదని, బయటకు వెళ్ళాల్సివస్తే లూజ్ దుస్తులు, తలపాగా, గొడుగు, మంచినీటి బాటిల్ తోసహ పలు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. తలతిప్పడం, వాంతులతో నీరసం వస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లాలని, ఇట్టిపరిస్థితిలో ఆలస్యంచేయరాదని తెలిపారు.ఎండలు నిప్పుల కొలిమిలా రోజు రోజుకు ఉష్నో గ్రతలు పెరుగుతున్నందున జగిత్యాల జిల్లా తోపాటు కొన్ని చుట్టుపక్క జిల్లాల్లో రెడ్ అలర్ట్ మరికొన్ని జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటిస్తూ వాతావరణ శాఖ హెచ్చరిక జారిచేసింది.

### ఆధారాలు లేని ఆరోపణలు

## చేస్తే ఊరుకునేది లేదు



చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 20 : పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయ కులతో కలిసి మీడియా సమావేశం ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు నిర్వహించారు.ఈ సందర్భంగా గౌరవ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు మాట్లాడుతూ.. రైతన్నల విషయంలో ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా పార్టీలకు అతీతంగా పని చేస్తున్నామని పెద్దపల్లి నియోజక వర్గంలో ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోలు విషయంలో మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడటాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలో రైతులకు సంబంధించిన కొనుగోళ్లు పారదర్శ కంగా జరుగుతున్నాయని వివరించారు. నిన్న మంగళవారం రోజున మనోహర్ రెడ్డి మాటలను వింటుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు ఉన్నాయని వారి మాటలు ప్రజలు నమ్మే ప్రసక్తి లేదని మా ప్రభుత్వంపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు వడ్ల కొనుగోలు విషయంలో మాట్లాడే అర్హత మనోహర్ రెడ్డి కి లేదని వారి హయంలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలో క్వింటాలుకు పది నుండి పదిహేను కిలోల వరకు కోతలు విధించి రైతుల నడ్డి విరిచిన ఘనత వారిదే అని ఆ విషయం రైతులు కూడా ఎక్కడి వెళ్లినా చెబుతారని అన్నారు.

# మృతురాలి కుటుంబానికి పది లక్షల పరిహారం ఇవ్వాలి

**-కూలీలకు అధికారులు భరోసాను కల్పించాలి**

**-బిఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (20) :**

ఉపాధి హామీ పనులు చేస్తూ వడదెబ్బతో మృతి చెందిన మృతురాలు అంకతి మల్లవ్వ కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల పరిహారం అందించాలని జగిత్యాల జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు బుధవారం అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వేముల కుర్తి గ్రామంలో వడదెబ్బతో మృతి చెందిన మల్లవ్వ కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిద్రవస్థలో ఉందని అందుకు నిదర్శనం అధికారుల పనితీరని అన్నారు.వడదెబ్బతో మృతి చెందితే ఇప్పటికీ ఏ అధికారి కుటుంబానికి భరోసా కల్పించలేదని,ఉపాధి హామీ పనులు చేసేవారు నాన్నా ఇక్కట్లు పడుతున్న సంబంధిత శాఖ అధికారులు,ఉన్నతాధికారులు పరిశీలించడం భరోసా కల్పించడం విఫలమయ్యారన్నారు.కూలీలకు భరోసా కల్పించి,మృతి చెందిన కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోరారు.ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లాల దశరథ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి,గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న, నాయకులు కంటం రమేష్,సున్నం సత్యం,పోతురాజు శివరాజం,ఆసతి పెదరాజం గుమ్మల నరేష్,బోడ్డు గణేష్, మాలెపు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## పురుగుమందుల విక్రయంలో

# ప్రభుత్వం సూచించిన నిబంధనలు పాటించాలి

**-ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (20) :** పురుగుమందుల విక్రయంలో ప్రభుత్వం సుచించిన నిబంధనలు పాటించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండల వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్ అన్నారు. ఇబ్రహీం పట్నం రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం యూరియా బుకింగ్ యాప్‌పైన ఎరువులడీలర్లు, వాలంటీర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు.సమావేశంలో యాప్ ద్వారా యూరియా బుకింగ్ విధానం, రైతులకు పారదర్శకంగా ఎరువుల సరఫరా, స్టాక్ లభ్యత వివరాలు మరియు సమయాను కూల పంపిణీపై వివరించారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న వరి రకాలను రైతులకు ప్రాధాన్యంగా సూచించి, వాటి విత్తనాల విక్రయాలను ప్రోత్సహించాలని డీలర్లకు సూచించారు.విత్తనాలు, ఎరువులు,పురుగుమందుల విక్రయంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎఓ వివరించారు.రైతులకు విక్రయించే ప్రతి విత్తనం,ఎరువు మరియు పురుగు మందుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని డీలర్లకు ఆదేశించారు.బిల్లు ఇవ్వక పోవడం లేదా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన పక్షంలో సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.నకిలీ విత్తనాలు ,నాణ్యతలేని ఎరువులు లేదా పురుగు మందుల విక్రయంలో పాల్గొంటే ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు మరియు సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని డీలర్లకు స్పష్టం చేశారు.డీలర్లు మరియు వాలంటీర్లు రైతులకు యాప్ వినియోగం పై సరైన అవగాహన కల్పించాలని సూచించబడింది.సమావేశంలో పాల్గొన్న వారు యాప్ ద్వారా పారదర్శకత పెరుగుతుందని, ప్రభుత్వం చేపడుతున్న ఈ విధానం రైతులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలందరికీ 100శాతం వ్యాక్సిన్స్ వేయ్యాలి



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ఆరోగ్య కేంద్రంలో బుధవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ నరేందర్ ఇబ్రహీంపట్నం, వర్షకొండ సబ్ సెంటర్ లను సందర్శించారు. ఇమ్యునైజేషన్ సెషన్స్ జరుగుతున్న తీరును పరిశీలించారు. పిహెచ్సి వ్యాక్సిన్ నిలువలను,కోల్డ్ చైన్ మెయింటెనెన్స్ మరియు రికార్డులను పరిశీలించారు. పిల్లలందరికీ 100 శాతం వ్యాక్సిన్స్ ఇవ్వవలసిందిగా కోరారు.14 సంవత్సరాల బాలికలందరూ హచ్‌పిఓ వ్యాక్సిన్ తీసుకునేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వనజ,సూపర్వైజర్స్, నర్సింగ్ ఆఫీసర్స్,ఎమ్ఎల్ హెచ్ పి,ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లింక్ రోడ్డు పరిశీలించిన అటవి అధికారులు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (20) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని వేములకుర్తి – కోజన్ కోత్తుర్ గ్రామల మధ్య అటవి మార్గంలో ఉన్న లింక్ రోడ్డు ను బుధవారం జగిత్యాల డిఎఫ్ ఓ ,యఫ్ ఆర్ ఓ పద్మ రావు సిబ్బందితో కలిసి పరిశీలించారు.గత కొన్ని సంవత్సరాలుగా రహదారి పనులు నిలిపివేగా అధికారులు రహదారి నమునాలను పరిశీలించి. ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి చైతన్య, ఫారెస్ట్ బీట్ అదికారి గాండ్ల మధుసూదన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరికి యాదాద్రి ఆలయ అధికారుల ఆహ్వానం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 20 :** ఈనెల 23న,యాదగిరి గుట్ట (యాదాద్రి)శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయవేదపాఠశాల,శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనుల శంకుస్థాపన మహోత్సవానికి హాజరుకావాలని ఆలయ అధికారులు బుధవారం రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఆహ్వాన పత్రికను హైదరాబాద్ లో అందజేశారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగే ఈ కార్యక్రమానికి మంత్రి అడ్లూరిని అధికారులు ఆహ్వానించారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 20 :** ధర్మపురి పట్టణానికి చెందిన కటకం శంకర్ విద్యుత్ షాక్తో మృతి చెందాడు. బుధవారం ఉదయం కోరండ్లపల్లెలోని తన వ్యవసాయ భూమిలో వ్యవసాయ పనులు చూడటానికి వెళ్లిన అతను ప్రమాదానికి గురైనట్లు తెలిసింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరించారు.

## 15కేవీ ట్రాన్స్ ఫార్మర్‌లో తలెత్తిన సమస్య



**-పరిష్కరించిన రాజాపూర్ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 20 :** రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి 15కేవీ ట్రాన్స్ ఫార్మర్ లో ఓవర్ లోడ్ కారణంగా సమస్య తలెత్తి కరెంట్ నిలిచి పోయింది. దీంతో వెంటనే స్పందించిన సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య డీఈ, ఏఈతో మాట్లాడి కరెంట్ ను పునరుద్ధరించారు. అంతేకాకుండా గ్రామస్తులు ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారం కోసం నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని వారిని కోరారు. దీంతో బుధవారం సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు నూతన 25 కేవీ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన సర్పంచ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహేందర్ రెడ్డి, లైన్మెన్ రమేష్ జేఎల్ఎం అంజి. వార్డు సభ్యులు పుల్లెల సుజాత, శశికుమార్ పాల్గొన్నారు.

## వెల్లుల్లలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, మే 20 :** రైతులు మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాలను సాగు చేస్తూ, సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని పొలాస పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా. వై. స్వాతి పిలుపునిచ్చారు. బుధవారం మెట్ పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ యూరియా వాడకం, పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయం, పచ్చిరొట్ట ఎరువుల ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యంగా వరి కోతల తర్వాత అవశేషాలను కాల్చకుండా నేలలోనే కలియదున్నాలని కోరారు. అనంతరం బి. శ్రీలక్ష్మి మాట్లాడుతూ వాతావరణ యాప్స్, బులెటిన్ల ప్రాధాన్యతను తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి ఎ.మమత మాట్లాడుతూ రాబోయే వానాకాలంలో రైతులు తప్పనిసరిగా సన్న రకాలను సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్లస్టర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద వ్యక్తులకు లాడ్జి గదులు ఇవ్వద్దు

**-గుర్తింపు పత్రాలు తప్పనిసరి**
**-జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ కరుణాకర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 20 :** అనుమానాస్పద వ్యక్తులకు లాడ్జి గదులు ఇవ్వవద్దని, గుర్తింపు పత్రాలు తప్పనిసరి అని జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ కరుణాకర్ అన్నారు. జగిత్యాల పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జ్ యజమానులతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నిర్వాహకులు తప్పనిసరిగా పాటించవలసిన భద్రత నిబంధనలు, మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ,లాడ్జ్‌లో గదులు కేటాయించే ముందు ప్రతి ఒక్కరి నుండి ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ లేదా ఇతర చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలు తప్పనిసరిగా సేకరించాలని సూచించారు.వారి పూర్తి వివరాలను రిజిస్టర్లో నమోదు చేసి భద్రపరచాలని,అవసరమైన సందర్భాల్లో పోలీసులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. లాడ్జ్ ప్రాంగణం మొత్తం సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రవేశ ద్వారాలు, రిసెప్షన్, పార్కింగ్ ప్రదేశాలు మరియు కారిడార్లలో నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, అవి 24 గంటల పాటు నిరంతరం పనిచేసేలా నిర్వహించాలని తెలిపారు. సీసీ ఫుటేజ్ కనీసం కొంతకాలం భద్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులకు లేదా సరైన గుర్తింపు పత్రాలు లేని వారికి గదులు కేటాయించరాదని స్పష్టం చేశారు. ఇలాంటి నిర్లక్ష్యం వలన నేరాలకు అవకాశం ఏర్పడే ప్రమాదం ఉన్నందున లాడ్జ్ యజమానులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఏవైనా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీసు శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన లాడ్జ్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. పట్టణ భద్రతలో లాడ్జ్ నిర్వాహకుల సహకారం అత్యంత కీలకమని, ప్రజల రక్షణ కోసం పోలీసు శాఖతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# బుగ్గారం సర్పంచ్ భర్త అక్రమ వసూళ్ల ఆరోపణలు

**-బుగ్గారం 12 వార్డు ప్రజలు ఎంపిఓ, కార్యదర్శికి ఫిర్యాదు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 20 :** జగిత్యాల బుగ్గారం పంచాయతీ సర్పంచ్, భర్త అక్రమ వసూళ్లు చేస్తున్నారని 12 వార్డు ప్రజలు ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శికి బుధవారం ఫిర్యాదు చేశారు.బుగ్గారం పంచాయతీ లోని 12వ వార్డులో నివసిస్తున్న జక్కుల లక్ష్మణ్, బొడ్డు రవి, కేతి పోషన్న, జక్కుల లింగా రెడ్డి తదితరులు గతంలో కొనుగోలు చేసిన నివాస స్థలాల్లో గ్రామ పంచాయతీ అనుమతితో ఇళ్లు నిర్మించుకుంటున్నారు.అయితే 16ఫీట్ల రహదారి తీయడంతో ఇళ్ల ముందు వర్షపు నీరు నిలుస్తోందని,లోతట్టు ప్రాంతంగా మారిందని వాపోయారు.వాహనాలు రాకపోకలు సాగేందుకు 8మంది వాసులు కలిసి స్వంత ఖర్చుతో రోడ్డుపై మట్టి పోయించుకుంటున్నారు.కానీ సర్పంచ్ భర్త నక్కా రాజయ్య,బొడ్డు అశోక్, గంగాధర రాజిరెడ్డి,బొడ్డు లక్ష్మీనారాయణ అనుచరులతో కలిసి పనులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు.ఈ విషయంతో సంబంధం లేకున్నా 5 లక్షల రూపాయలు డిమాండ్ చేస్తున్నారు. డబ్బులు ఇస్తేనే రోడ్డు వేసుకోవాలి లేకుంటే పనులు ఆపేస్తామని బెదిరిస్తున్నారని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. డబ్బులు ఇవ్వకపోతే అక్రమ కేసులు పెడతామని బెదిరిస్తున్నారని,వర్షాకాలం సమీపిస్తుండటంతో ఇబ్బందులు ఎదురవుతాయని పిర్యాదు దారులు వాపోయారు. గతంలో 2 లక్షల వరకు ఖర్చు పెట్టామని, ఇప్పుడు మళ్లీ డబ్బులు అడుగుతున్నారని వారు పిర్యాదులో తెలిపారు. ఈ వ్యవహారంపై ఎంక్వైరీ జరిపించి, అక్రమంగా అడ్డుకుంటున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నూతన పంచాయతీ చట్టం ప్రకారం న్యాయం చేయాలని 12వ వార్డు ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్రస్థాయి కమిటి ఏర్పాటు



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 20 :** ది అఖిల్ భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నౌండ్ల సంతోష్ చారి, సంఘ బలోపేతం మరియు విశ్వకర్మ సమాజ సమగ్ర అభివృద్దే లక్ష్యంగా 69 మంది సభ్యులతో కూడిన రాష్ట్ర కమిటీని అధికారికంగా ప్రకటించారు.విశ్వకర్మ సమాజానికి చెందిన వృత్తిదారులు, కార్మికులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వారి హక్కుల సాధన కోసం పోరాటం చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, ఆర్థిక స్వావలంబన, నైపుణ్యాభివృద్ధి, సామాజిక గౌరవం వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.మహిళలకు సంఘంలో మరింత ప్రాధాన్యత కల్పిస్తూ, మహిళా విభాగాలను బలోపేతం చేయడం ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలను గ్రామస్థాయికి విస్తరించనున్నట్లు చెప్పారు.యువతను సంఘ నిర్మాణంలో భాగస్వాములను చేసి,వారిలో నాయ కత్వ లక్షణాలను పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.ఈ రాష్ట్ర కమిటీ నియామకం విశ్వకర్మ సమాజంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని,సమాజ అభివృద్ధికి ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని పలువురు సంఘ నాయకులు,సభ్యులు అభిప్రాయపడ్డారు. నూతనంగా ఎంపికైన రాష్ట్ర కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు, జగిత్యాల జిల్లా నుండి చింతల శ్రీనివాస్ (వాసు) స్టేట్ ఈసీ మెంబర్, జగిత్యాల అడ్వైజర్ గా ఎన్నికయ్యారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**చురకలు విలేకరి, మల్యాల, మే 20:** రైతులు మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాలను సాగు చేస్తూ, సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని వ్యవసాయ శాస్త్రవేత్త డా.ఎన్.సాయినాథ్ పిలుపునిచ్చారు. బుధవారం మల్యాల మండలంలోని రామన్నపేట గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువ యూరియా వాడకం, పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయం, పచ్చిరొట్ట ఎరువుల ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యంగా వరి కోతల తర్వాత అవశేషాలను కాల్చకుండా నేలలోనే కలియదున్నాలని కోరారు. వాతావరణ యాప్స్, బులెటిన్ల ప్రాధాన్యతను తెలిపారు. రాబోయే వానాకాలంలో రైతులు తప్పనిసరిగా సన్న రకాలను సాగు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్లస్టర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలతో మెరిసిన మహిళా కూలీలు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, మే 20 :** మండల పరిధిలోని వెల్లుల్ల గ్రామంలో బుధవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు వినూత్నంగా జరిగాయి. గ్రామంలోని ఫీడర్ చానల్ పనులకు హాజరైన సుమారు 170 మంది మహిళా కూలీలు అందరూ ఒకే రకమైన ఇందిరమ్మ చీరలు ధరించి పనులకు హాజరుకావడం విశేషం. మహిళా కూలీలంతా ఒకే రంగు దుస్తుల్లో క్రమశిక్షణతో పనులు చేస్తూ సందడి చేశారు.ఈ పని ప్రదేశాన్ని పంచాయతీ కార్యదర్శి చెదలు నారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ బడుగు గణేష్ సందర్శించారు. కూలీలు చేస్తున్న పనులను వారు పరిశీలించి,వేసవి దృష్ట్యా పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మేట్లు లత,జమున,లతిక,లావణ్య, సంగీత లతో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.ఒకే రకమైన చీరలతో కూలీలు పనుల్లో పాల్గొనడం స్థానికంగా అందరిని ఆకట్టుకుంది.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**చురకలు విలేకరి,మల్లాపూర్, మే 20 :** మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన నవ తెలంగాణ విలేకరి నిమిషకవి రాజేష్ తండ్రి సారంగం ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కోరుట్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డిజిఎం అట్ల సురేష్ కుమార్ బుధవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఇక్కడ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డీఎం రవి, మెట్ పల్లి బ్రాంచ్ మేనేజర్ నరేష్, సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, మాజీ జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ముద్దం శరత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, మే 20 :** గొల్లపల్లి మండలం నందిపల్లి గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని గొల్లపల్లి బిఆర్ఎస్ నాయకులు బుధవారం పరిశీలించారు.నెల రోజుల నుండి మక్కాల రైతులు ఎదురుచూస్తున్నారని కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయకుండా కేవలం రెండులారీలు మాత్రమే కొనుగోలు చేయడం సిగ్గుచేటన్నారు.ఇప్పటికి ఇంకా 20లారీల మక్కలు తూకానికి సిద్ధంగా ఉన్నప్పటికీ కనీసం గన్ని సంచులు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.సెంటర్‌లో సామాన్యులకు గన్ని సంచులు ఇవ్వకుండా వివక్షకు గురిచేస్తున్నారని రైతులు వాపోయారు.సెంటర్ను అధికారులు, అధికార పార్టీ నాయకులు-ప్రారంభించడం మినహా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు .అక్కడి రైతులతో మాజీ మంత్రికొప్పుల ఈశ్వర్ ఫోన్ లో మాట్లాడి సంబంధిత అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు.ప్రభుత్వం స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని మాజీ జడ్పీటీసీ జలంధర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాంపెల్లి హనుమాన్లు, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం,మాజీ సర్పంచులు అలిశెట్టి రవీందర్,నల్ల శ్యామ్,గంగా రెడ్డి, బిఆర్ఎస్ యూత్ నాయకులు అవారి చందు,మల్లారెడ్డి పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో కొనసాగుతున్న ఐకెపి వివోఏల నిరవధిక సమ్మె

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 20 :** రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు లో భాగంగా బుధవారం బెల్లంపల్లిలో ఐకెపి వివో ఏలు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు.ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించేంతవరకు సమ్మెను కొనసాగి స్తామని తెలిపారు.వివోఏలకు కనీస వేతనం రూ 20వేలు చెల్లించాలని కోరారు.తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింప జేయాలని డిమాండ్ చేశారు.అర్హులైన వివోఏలకు వెంటనే సీసీలుగా పదోన్న తులు కల్పించాలని కోరారు.వివో ఏ



లకు రూ20 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా 58జీవోను సవరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. నిరవధిక సమ్మెలో వివో ఏ అధ్యక్షురాలు దుగుట కవిత, కార్యదర్శి పేరాల మహేష్, కోశాధికారి చిలుక శంకరమ్మ,ఉపాధ్యక్షులు కామెర వెంకటస్వామి,గౌరవాధ్యక్షులు పొట్ట పోషం,సహాయ కార్యదర్శి పనస విజయ,కార్యవర్గ సభ్యులు పాలాజి శ్రీనివాస్,అచ్చ సుజాత,మచ్చ కుర్తి గాయత్రి,గంధం కుమార్,గంధం రేణుక ,కుమ్మరి సృజన,కందుల అశోక్,పనాస మంజుల,దుర్గం మాధవి,దుగుట కోల భాగ్య,రామటెంకి రమేష్,రత్నం రాజశేఖర్,ఇప్ప శివకృష్ణ, కామెర శ్రీవేణి ,కోట విజయలక్ష్మి సిరిపోతుల మల్లేశ్వరి, గొర్లపల్లి రాజయ్య,పంచర్పుల ప్రశాంత్, గొల్లపల్లి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అలజడులు సృష్టించడం అవివేకం

**-కంప్యూటర్ యుగంలోనూ కుల వివక్షా**

**-పెగడపల్లి ఘటనపై బీఎస్పీ మండిపాటు**

**-బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రాజనర్సయ్య**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 20 :** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో జరిగిన బోనాల జాతర వివాదంపై బహుజన సమాజ్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరికిల రాజనర్సయ్య,పార్లమెంట్ ఇంచార్జ్ కాదాసి రవీందర్ మాట్లాడుతూ పెగడపల్లి గ్రామంలో ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చుకునే క్రమంలో,బహుజన వర్గాల వారు బోనాలు తీయడాన్ని కొందరు అడ్డుకోవడం సరైనదికాదన్నారు. గతంలో బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాలన్నీ ఒకే వర్గంగా కలిసికట్టుగా పండుగలు, ఉత్సవాలు జరుపుకునేవారని వారు గుర్తు చేశారు.కానీ నేడు కంప్యూటర్ యుగంలో జీవిస్తున్నప్పటికీ ,మనుషుల్లో కుల,మత బేధాలు రావడానికి అగ్రవర్ణ ధోరణులు, పెట్టుబడిదారీ రాజకీయ వ్యవస్థలు, మనువాద పార్టీలే కారణమని మండి పడ్డారు.సమాజంలో ఇలాంటి వ్యత్యాసా లను పెంచి పోషిస్తూ,విచక్షణ కోల్పోయి అలజడులు సృష్టించడం కొందరి అవివేకానికి నిదర్శనమని వారు స్పష్టం చేశారు.ఇప్పటికైనా పట్టణాల్లో, గ్రామాల్లో ఉండే బీసీ,ఎస్సీ,ఎస్టీ బహుజన బిడ్డలంతా ఒకేవర్గంగా కలిసి కట్టుగా పండుగలు జరుపుకోవాలని, అలాగే అంతా ఒక్కటై రాజ్యాధికారం సాధించుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి వివక్షాపూరిత సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ అధికారులు,రాజకీయ నాయ కులు తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్ర మంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు నర్ల గోపాల్ యాదవ్,కార్యవర్గ సభ్యులు బొంకురి రమేష్,రామగుండం ఇంచార్జ్ జింక ఉదయ్,పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య,పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారద తదితరులు పాల్గొన్నారు.

# మహాభారతం భారత లోకానికి అవసరం

**-నిత్యజీవితంలో జరుగుతున్న కథే మహాభారతం**

**-పాండవులు ధర్మం కోసం కౌరవులు అధర్మం కోసం**

**-బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేష్వర శర్మ**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 20 :** మహాభారతం భారతలోకానికి అవసరమనినిత్యజీవితంలో జరుగుతున్న కథే మహాభారతమని పాండవులు ధర్మం కోసం కౌరవులు అధర్మంకోసం పని చేశారని పురాణాలు చెబుతున్నాయని బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేష్వర శర్మ పేర్కొన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సదనంలో శ్రీ శ్రీ శ్రీ సరస్వతి గోవిందా రాజుల చారి టేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అధిక మాసం సందర్భంగా తేదీ 20-05- 2026 బుధవారం జ్యేష్ఠ శుక్ల చవితి నుండి తేదీ 28- 05 -2026 జ్యేష్ఠ శుక్ల దదాశి వరకు శ్రీ మహాభారత జ్ఞాన



యజ్ఞం నిర్వహించబడుతుంది.ఈ సందర్భంగా శ్రీ పౌరాణిక ప్రవర ప్రవచన చక్రవర్తి శ్రీ శృంగేరి శారద పీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ మహాభారత జానయజ్ఞం గురించి కళ్లకు కట్టినట్లుగా అభివర్ణిస్తూ భక్తులను ముగ్ధ లను చేస్తూ ఆయన తన ప్రవచనాన్ని కొనసాగించారు.మహాభారతం వేద వ్యాసుడు రచించిన ప్రపంచ ప్రసిద్ధ ఇతిహాసమని ఇది మొత్తం18 పర్వాలుగా విభజించబడిందన్నారు వీటిలో కౌరవ పాండవుల వంశ చరిత్ర, కురుక్షేత్ర సంగ్రామం,మానవ జీవితానికి అవసరమైన సమస్త ధర్మ సూత్రాలు (భగవద్గీతతో సహా) ఉన్నాయి.ఈ 18 పర్వాల మహాభారతం హిందువులకు పంచమ వేదముగా పరిగణించబడే భారత ఇతిహాసము. పురాణ సాహిత్య చరిత్ర ప్రకారం మహాభారత కావ్యము వేద కాలం తర్వాత, అనగా కలియుగం ప్రారంభమైన తరువాత 5260 సంవత్సరాల క్రితం లక్ష్య శ్లోకాల గ్రంథం దేవనాగరి లిపిగల సంస్కృతం భాషలో రచించబడింది.1,2,3,4,5,6 దీనిని వేదవ్యాసుడు చెప్పగా గణపతి రచించాడని కలియుగం ప్రారంభమైన తరువాత 5260 సంవత్సరాల క్రితం లక్ష శ్లోకములతో (74,000 పద్యముల తో లేక సుమారు 18లక్షల పదములతో ) ప్రపంచములోని అతి పెద్ద పద్య కావ్యములలో ఒకటి.ఈ మహా కావ్యాన్ని 14వ శతాబ్దంలో కవిత్రయముగా పేరు పొందిన నన్నయ,తిక్కన,ఎర్రనలు తెలుగులోకి అనువదించారని ఆయన ప్రభోదించారు. అనంతరం సత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి దీపారాధన చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి పాల్గొన్న భక్తకోటికి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది, ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదం తో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన గన్నపద్మారెడ్డి తన స్వంత ఖర్చులతో భక్తులు స్టీలు పల్లెల్లో అన్నం తీనాలని స్టీల్ గ్లాసుల్లో వాటర్ తాగాలని సదుద్దేశంతో సత్సంగ సదనం శ్రీ శ్రీ శ్రీ సరస్వతి గోవిందరాజుల చారి టేబుల్ ట్రస్ట్ కు అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి నగుభోతూ శ్రీనివాస్ గుప్తా ప్రతినిధులు భూపతి సార్ నగుభోతు లక్ష్మీనారాయణ గుప్తా రామ్ రెడ్డి సారు గంప నాగేంద్రం గుప్తా నగుబోతు రాము గుప్తా మేగి నరసయ్య ధ్యాప దేవయ్య యాదవ్ వెంకట్రెడ్డి గుండం రాజి రెడ్డి తదితరు అంజమ్మ బండారి బాల్రెడ్డి, బొమ్మ కంటి వెంకన్న గుప్త బొమ్మకంటి అశోక్ గుప్తా పెంటం శ్రీనివాస్ శ్యామంతుల అనిల్ వనం రమేష్ పెంటం మైసయ్య , శ్రీ వేణుగోపాలస్వామి గోదా గోష్టి మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సామల రాజమ్మ కుటుంబానికి కౌన్సిలర్ చేయూత



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 20 :** బెల్లంపల్లి పట్టణంలోని 3 వ వార్డులో అనారోగ్యంతో ఇటీవల మరణించిన సామల రాజమ్మ కుటుంబాన్ని బుధవారం స్థానిక కౌన్సిలర్ బెడ్డల సౌజన్య విజయ్ కుమార్ పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాజమ్మ మృతికి సానుభూతి తెలిపారు. దశదిన కర్మల కోసం తనవంతుగా రూ 5 వేలు రాజమ్మ కుటుంబ సభ్యులకు అందజేసి ఔదార్యం చాటుకున్నారు.

## గంజాయి నిర్మూలన కోసం పోలీసుల విస్తృత తనిఖీలు



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 20 :** రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో బుధవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో నార్కోటిక్ డాగ్ సహాయంతో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు.వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్,టీ స్టాళ్లు, కాంటా చౌరస్తా,పాన్ షాపుల్లో నార్కోటిక్ డాగ్ సహాయంతో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. గంజాయి అక్రమ రవాణా పై నిఘా పెంచామని తెలిపారు.యువత మరకద్రవ్యాల బారిన పడకుండా నిరోధిం చేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.గంజాయి సేవించిన వ్యక్తులను నార్కోటిక్ డాగ్ కనిపెడుతుందని చెప్పారు.యువత గాంజాకు అలవాటు పడి పోలీసులకు పట్టుబడితే గాంజా టెస్టులు చేసి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని డిఅడిక్షన్ సెంటర్ కు తరలిస్తామని తెలిపారు.గాంజా అమ్మిన,సేవించిన వారిపై కేసు నమోదు చేస్తామని సీఐ శ్రీనివాసరావు హెచ్చరించారు.

## గంజాయి విక్రయిస్తున్న నిందితుడు అరెస్ట్

**-రిమాండ్‌కి తరలింపు : నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్**




**చురకలు ప్రతినిధి, నిర్మల్, మే, 20 :** జిల్లా ఎస్పీ.జానకి షర్మిల ఆదేశాల మేరకు విశ్వసనీయ సమాచారంతో ఖానాపూర్ మండలం రామరెడ్డిపల్లి బస్ స్టాప్ సమీపంలో ఆకస్మిక దాడి నిర్వహించి,బీహార్ రాష్ట్రానికి చెందిన మనీష్ పాస్వాన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. నిందితుడి వద్ద నుండి ఒక కిలో (లక్ష రూపాయల విలువ) గల గంజాయి,ఒక రియల్‌మీ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. విచారణలో నిందితుడు బీహార్ రాష్ట్రం నుండి గంజాయి తీసుకువచ్చి ఖానాపూర్ ప్రాంతంలో చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఈ దాడిని, స్వాధీనం,విచారణ ప్రక్రియ మొత్తం కూడా ఈ-సాక్ష్య యాప్ ద్వారా వీడియో చిత్రీకరణ చేయడం జరిగింది.నిందితుడిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మాదకద్రవ్యాల వ్యాపారం, సరఫరా,గంజాయి సాగుపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఈ కేసును విజయవంతంగా ఛేదించిన నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఖానాపూర్ సీఐ అజయ్, ఎస్ఐ రాహుల్, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ.జానకి షర్మిల ప్రత్యేకంగా అభినందించారు.

# హైవే నిర్మాణ కంపెనీ నిర్లక్ష్యం

**-పర్యావరణాన్ని దెబ్బతీస్తున్న వైనం**
**-పట్టించుకోని నేషనల్ హైవే అథారిటీ అధికారులు**
**-నిర్లక్ష్యం చూపుతున్న రహదారి నిర్మాణ సంస్థ**



**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

భారతమాల పరియోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం వరంగల్ కరీంనగర్ హైవే నిర్మాణం చేపట్టింది. మరో ఏడాదిలో రోడ్డు నిర్మాణం కూడా పూర్తికానుంది.వరంగల్ కరీంనగర్ రహదారిలో ఉన్న హసన్పర్తి ఎల్కతుర్తి హుజురాబాద్ శంకరపట్నం మాన కొండూర్ పట్టణాలు గ్రామాల మీదుగా హైవే వెళ్తోంది.అయితే అంతటా గ్రామాల్లో నుండి కాకుండా కొత్త రోడ్డుని నిర్మిస్తున్నారు.మొత్తం రహదారి పొడవు 68 కిలోమీటర్లు కాగా ఇందులో ఎక్కువగా కొత్త రోడ్డు నిర్మాణమే ఉంది.ఇందుకోసం పెద్ద ఎత్తున భూసేకరణ చేశారు.ఇంత వంతెనలు, ఫ్లై ఓవర్లు నిర్మించారు.అయితే ఈ రోడ్డు నాణ్యత పై పెద్ద ఎత్తున అనుమానాలు ఉన్నాయి.నేషనల్ హైవే అథారిటీ అధికారులు తూతూ మంత్రంగానే పనులు చేస్తున్నట్టు విమర్శలు ఉన్నాయి. పాత రహదారి నిర్మాణం జరుగుతున్న చోట వాహనదారులు ఇబ్బందులు పడకుండా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.తద్వారా రోడ్డు ప్రమాదాలు కూడా జరిగాయి.హైవే కంపెనీకి సంబంధించిన వాహనాల ప్రమాదాలు జరిగి పలువురు మృతి చెందారు. రాజకీయ పరపతి ఉన్న నేత బంధువు నిర్మాణ కంపెనీగాప్రచారం జరుగుతోంది.రాజకీయ పలుకుబడితోనే ఎవరు ప్రశ్నించకుండా చూస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి.సంబంధిత హైవే నిర్మాణ కంపెనీకి పెద్ద ఎత్తున రాజకీయ నేతలతో సంబంధాలు అండదండలు ఉన్నట్టుగా ప్రచారం ఉంది.అయితే రహదారి నిర్మాణంలో భాగంగా పెద్ద ఎత్తున చెట్లను తొలగించారు.దీంతో పర్యావరణం పెద్ద ఎత్తున దెబ్బతింది. కొన్ని ఏళ్ల నాటి అంటే సుమారు 100, 150, 200 సంవత్సరాల క్రితం చెట్లను కూడా రోడ్డు నిర్మాణంలో భాగంగా సంబంధిత కంపెనీ తొలగించింది. అయితే తొలగించిన వాటి స్థానంలో కొత్త చెట్లను మొక్కలను రోడ్డు నిర్మాణ కంపెనీ పెట్టాల్సి ఉంది.అయితే తూతూ మంత్రంగానే సంబంధిత కంపెనీ మొక్కలు నాటుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ విషయంపై నేషనల్ హైవే అథారిటీ అధికారులు కూడా నోరు మెదపడం లేదని తెలుస్తోంది. ఉన్న చెట్లను నరికివేసి కొత్త చెట్లను పెట్టకపోవడం వల్ల పెద్ద ఎత్తున పర్యావరణం దెబ్బతినే పరిస్థితి ఎదురైంది.తద్వారా కంపెనీ ఆర్థికంగా కూడా లాభపడుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికైనా నేషనల్ హైవే అధికారులు ఈ సమస్యను గుర్తించి రోడ్డు నిర్మాణ నియమ నిబంధనలు పరిశీలించి సంబంధిత కంపెనీపై ఒత్తిడి తెచ్చి మొక్కలను చెట్లను పెద్ద ఎత్తున నాటించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డెక్కిన రైతన్నలు...!

**-ధాన్యం కొనుగోళ్లలో అంతులేని నిర్లక్ష్యం**
**-అధికారుల తీరుపై చంద్రవెల్లిలో అన్నదాతల ఆగ్రహం**
**-గొల్లపల్లిలో రోడ్డుపై వడ్ల బస్తాలతో నిరసన**

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే20 :** నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాల ద్వారా వరిధాన్యం కొనుగోలు చేసి,గోదాములు,రైస్ మిల్లులకు తరలించే పనిలో జిల్లా అధికారులు నిమగ్నమవుతున్నప్పటికీ జిల్లాలోని పలు ప్రాంతాల్లో రోజుల తరబడి దాన్యం కల్లాల్లోనే మగ్గడం పట్ల రైతుల్లో ఆగ్రహం పెల్లుబుకుతోంది.జిల్లా కలెక్టర్ తో పాటు ఉన్నతాధికారులు వేగవంతంగా ధాన్యం కొనుగోలను చేపట్టాలని క్షేత్రస్థాయిలో ఆదేశిస్తున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోతోంది. వర్షాకాలం సమీపిస్తుండడంతో ధాన్యం తడవకుండా గోదాములకు, రైస్ మిల్లులకు కేటాయించిన ప్రకారం తరలించాల్సిన బాధ్యత స్థానిక అధికారులకు ఉంది. కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఏమాత్రం ప్రయోజనం లేకుండా పోతుంది. ఇందుకు బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి, నెన్నెల్ మండలం గొల్లపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లలో అధికారులు వహిస్తున్న నిర్లక్ష్యం పై రైతన్నలు రోడ్డెక్కి ఆగ్రహం వ్యక్తం చేసిన తీరే సజీవ సాక్ష్యంగా నిలుస్తుంది. బెల్లంపల్లి మండలం లోని చంద్రవెల్లి కొనుగోలు కేంద్రంలో 20 రోజులుగా ధాన్యం నిల్వల కొనుగోళ్లు నిలిచి పోవడంతో రైతన్నలు బుధవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హమాలీలు, లారీల కొరకు 20 రోజులుగా ధాన్యం కుప్పల వద్ద పడి పడిగాపులు కాయాల్సి వస్తుందని రైతులు అసహనం వ్యక్తం చేశారు. కనీసం వర్షం పడితే ధాన్యాన్ని కప్పేందుకు సరిపడా టార్పాలిన్ కవర్లు కూడా ఇవ్వలేదని వాపోయారు.నెన్నెల్ మండలం గొల్లపల్లి గ్రామంలో కొనుగోళ్ళు లేక రైతులు ధాన్యం



బస్తాలతో నిరసన తెలపడం పరిస్థితికి అద్దం పట్టింది.ఇదే క్రమంలో రైతులను సముదాయించేందుకు వెళ్లిన రెవెన్యూ ఇన్స్పెక్టర్, కాళ్లు మొక్కుతాం ధాన్యం కొనండి అన్న రైతులతో నా కాళ్లు కాదు పై అధికారుల కాళ్లు మొక్కండి అంటూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం జిల్లాలో దుమారం రేపుతున్నాయి. వరి ధాన్యం కొనుగోళ్లలో అధికారులు ఏ మేరకు స్పందిస్తారో చూడాలి మరి.

**20 రోజులుగా పడిగాపులు గాస్తున్నాం. (మేడి శంకర్, చంద్రవెల్లి)**

20 రోజులుగా ధాన్యం కొనుగోలు లేక కుప్పల వద్ద పడిగాపులు గాస్తున్నాం. కనీసం అధికారులు కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు టెంటు, నీటి సౌకర్యం కూడా కల్పించలేదు. ఎక్కడ నింపిన ధాన్యం బస్తాలు అక్కడే ఉన్నాయి. హమాలీలు, లారీల కొరతతో తాము ఇబ్బందులు పడుతున్నాం. అధికారులకు ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని పదేపదే వేడుకున్న పట్టించుకోవడం లేదు. జిల్లా కలెక్టర్ చొరవచూపి తమ గ్రామంలో ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించేలా చూడాలని వేడుకుంటున్నాం.

**మూడు గ్రామాల రైతులం ఆగమవుతున్నాం... (గడ్డం శేఖర్, చంద్రవెల్లి)**

ధాన్యం కొనుగోళ్ళు లేక చంద్రవెల్లి, పెద్ద బూద,చర్లపల్లి రైతులం ఆగమవుతున్నాం. మొక్కుబడి గా మూడు లారీలు మాత్రమే కేటాయించి ధాన్యం తరలించారు. ఇంకా 20 లారీలకు పైగా ధాన్యం కళ్ళంలోనే మగ్గుతుంది. వర్షం వస్తే ధాన్యం తడిసి మా బతుకులు అగమైతయ్. జిల్లా అధికారులు చొరవ తీసుకొని వెంటనే ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించి రైతులను ఆదుకోవాలి.

# భైంసాలో ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ

**-బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**

**చురకలు ప్రతినిధి,నిర్మల్, మే, 20** : నిర్మల్ జిల్లా ఎస్పీ.జానకి షర్మిల, ఈరోజు భైంసాఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వృద్ధ దంపతులు జిల్లా ఎస్పీనీ కలిసి తమసమస్యను విన్నవించుకున్నారు.వారి సమస్యను ఓర్పుతో విన్న జిల్లాఎస్పీ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు తగినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే కుటుంబ కలహాల నేపథ్యంలో వచ్చిన తల్లి-కొడుకులతో ఎస్పీ ప్రత్యేకంగా మాట్లాడి, పరస్పరం అవగాహనతో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇద్దరికీ నచ్చజెప్పి వారి సమస్యకు పరిష్కార మార్గం సూచించారు.వీటితో పాటు భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 8 మంది అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే




స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

## ఈనెల 27 నుండి పాలిటెక్నిక్ కౌన్సిలింగ్ ప్రారంభం

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 20 :** ఈనెల 27 నుండి పాలిటెక్నిక్ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభించనున్నట్లు బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎం. దేవేందర్ తెలిపారు. ఇటీవల నిర్వహించిన పాలీసెట్ 2026 లో అర్హత సాధించిన విద్యార్థులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈనెల 27 నుండి 31 వరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, స్లాట్ బుకింగ్ ఉంటుందన్నారు. ఈనెల 29 నుండి జూన్ 1 వరకు విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్, జూన్ 3 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు, జూన్ 6 నుండి జూన్ 9 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్, కళాశాలలో రిపోర్టింగ్, జూన్ 9 ,10 తేదీల్లో తరగతులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. జూన్ 15న ఫైనల్ పేజీ కౌన్సిలింగ్ నోటిఫికేషన్, జూన్ 20న విద్యార్థులకు సీట్ల కేటాయింపు, జూన్ 27, 28 తేదీలలో సీట్ల జాయినింగ్, జూలై 8న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ దేవేందర్ తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ క్ కళాశాలలో అందిస్తున్న డిప్లమా కోర్సులు విద్యార్థులకు ఇంజనీరింగ్, టెక్నాలజీ రంగాలలో ఉజ్వల భవిష్యత్తును చేకూరుస్తాయన్నారు. డిప్లమో అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు, పబ్లిక్ సెక్టార్ సంస్థలలో ఉపాధి అవకాశాలతో పాటు బీటెక్ లో ప్రవేశాలకు అవకాశం ఉంటుందని ప్రిన్సిపల్ దేవేందర్ తెలిపారు.

## రైల్వే ట్రాక్ పై గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 20 :** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కొత్తపల్లి రైల్వే ట్రాక్ గేట్ సమీపంలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు తాండూర్ ఎస్సై ప్రసాద్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మృతుని శరీరంపై ఎలాంటి గాయాలు లేవని, చనిపోయే ముందు మృతుడు గ్రే కలర్ టీ షర్టు, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని స్థానికులు చెప్పారన్నారు. తుని ఫోటో చూసి గుర్తుపట్టినట్లయితే 8712656575 నెంబర్ కి సమాచారం ఇవ్వాలని ఎస్సై ప్రసాద్ కోరారు.

## ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో సత్తా చాటుదాం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 20 :** బహుజన్ సమాజ్ పార్టీని రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో సంస్థ గతంగా బలోపేతం చేయడంలో భాగంగా మంథని నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. గ్రామస్థాయిలో బూత్ మరియు సెక్టర్ లెవెల్‌లో పార్టీని ముందుకు తీసుకుపోయే విధంగా నాయకులు కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని చర్చించడం జరిగినది.నియోజకవర్గ ఇంచార్జి జనగామ రవికుమార్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఏట సంపత్ కార్యదర్శి కోటపర్తి చంద్రశేఖర్ నాయకులు బూడిద గట్టయ్య బూడిద సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

# చిన్నారికి మెరుగైన వైద్యం అందించి.. ఆదుకోవాలి

-వీధి కుక్కలను షెల్టర్ జోన్ కు తరలించండి.. వాటికి టీకాలు వేయించండి
-పాఠశాలలు, ఆసుపత్రుల వద్ద నుంచి శునకాలను తరలించండి
-ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ ఆంటీ రేబిస్ ఇంజక్షన్లు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోండి
-జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఎంఐఎం నాయకులు



**చురకలు విలేకరి,కరీంనగర్, మే 20 :** నగరంలోని 59 వ డివిజన్ ముకరంపురలో మంగళవారం వీధి కుక్కల దాడిలో తీవ్రగాయాలైన చిన్నారి కుటుంబాన్ని ఆదుకోవాలని,ప్రభుత్వ పరంగా చిన్నారికి వైద్య సదుపాయాలను అందించాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం పార్టీ నాయకులు కార్పొరేటర్లు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాను కలిసి బుధ వారం వినతిపత్రం అందజేశారు. బాధిత చిన్నారి కిరాణా షాపుకు వెళ్లి పాల ప్యాకెట్ తీసుకొని వస్తుండగా వీధి కుక్కలు దాడి చేసి, చేతిని కరవడంతో చిన్నారి తీవ్రంగా గాయపడింది. నగరంలో గత కొద్ది రోజులుగా ఇలాంటి ఎన్నో ఘటనలు చోటుచేసుకుని చాలామంది వీధి కుక్కల బారిన పడి తీవ్రంగా గాయాల పాలయ్యారని పేర్కొన్నారు. నగరంలో అన్ని డివిజన్లలో ఉన్నటువంటి వీధి కుక్కలను షెల్టర్ జోన్ కు తరలించి నగరంలో వీధి కుక్కల బెడద లేకుండా చేయాలని మనవి. వీధి కుక్కల కోసం నగర శివారులోని ఒక ప్రభుత్వ భూమిని కేటాయించి,నగరవ్యాప్తంగా ఆరోగ్య పరిస్థితి సరిగా లేని కుక్కలన్నింటినీ ఒకచోట చేర్చి వాటి సంరక్షణకు ఏర్పాట్లను మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా చేయాలని చెప్పారు. వీధి కుక్కలన్నింటికీ యాంటీ రేబిస్ టీకాలు వేయించాలని, కుటుంబ నియంత్రణ చేయించాలి. వీధి కుక్కల దాడిలో గాయపడ్డ చిన్నారి వైద్య ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరించాలని మెరుగైన వైద్యం అందించాలని చిన్నారి కుటుంబాన్ని ఆదుకోవాలని ఏఐఎంఐఎం పార్టీ తరఫున కోరారు. ప్రధానంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల వద్ద ఉన్నటువంటి వీధికుకలదు షెల్టర్ జోన్ కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పరంగా కుక్క కాటుకు గురైనటువంటి బాధితులకు వైద్య సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాసుపత్రుల్లో వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం కార్పొరేటర్ మాజీద్ హుస్సేన్, కో కార్పొరేటర్ సయ్యద్ ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్ అరిఫ్ అహ్మద్, లింగంపల్లి శీను, మాజీ కోఆప్షన్ బాబు జానీ నాయకులు అబ్దుల్ గఫ్ఫార్, తాజుద్దీన్, అబ్దుల్ సలీం, అక్బర్, ఖదీర్ శాఖాన్, బెజ్జంకి సుధాకర్, మేరాజ్, ఖమరొద్దీన్ షబ్బీర్, మిస్కీన్ తదితరులు పాల్గొన్నారు.



# జీవవైవిధ్యంతోనే మానవ మనుగడ

-నీల్వాయిలో ప్రకృతి మిత్ర ఆధ్వర్యంలో ఘనంగా జీవవైవిధ్య సదస్సు



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 20 :** జీవవైవిధ్యంతోనే మానవ మనుగడ ఆధారపడి ఉంటుందని ప్రకృతి మిత్ర వ్యవస్థాపకులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ అన్నారు. మే 22న అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చేపట్టనున్న జీవవైవిధ్య వారోత్సవాల్లో భాగంగా బుధవారం మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలం నీల్వాయిలో ప్రకృతి మిత్ర పర్యావరణ సామాజిక సంస్థ ఆధ్వర్యంలో అటవీ అధికారులతో కలిసి విత్తన బంతులు చల్లుతూ పర్యావరణం పై అవగాహన కలిగేలా వినూత్న రీతిలో జీవవైవిధ్య సదస్సును నిర్వహించారు. ఇందులో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జీవవైవిధ్యం,పర్యావరణం,అడవుల పై అవగాహన కల్పించారు. జీవవైవిధ్యానికి ఆధారమైన విత్తన బంతులను అటవీ ప్రాంతంలోకి వెళ్లిచల్లారు.వివిధ ప్రకృతి మిత్రవస్తువులను ప్రదర్శించారు. ప్రకృతిపై అవగాహన కలిగించే కరపత్రాలను ఆవిష్కరించారు. మొక్కలు నాటి రక్షిస్తామని అటవీ అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ పూర్వం జీవవైవిధ్య కేంద్రంగా ఉన్న వేమనపల్లి మండలంలోని నీల్వాయి ప్రాణహిత పరివాహక ప్రాంతంలోని ప్రజలు జీవవైవిధ్యం, అడవుల రక్షణలో ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. నీల్వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి హాఫీజుద్దీన్ మాట్లాడుతూ ఈ ప్రాంతం ఎంతో జీవవైవిధ్యం కలిగి ఉందని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎంపీడీవో కుమారస్వామి మాట్లాడుతూ ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఇంటిలో ఒక చెట్టును పెంచేలా త్వరలోనే అవగాహన కల్పిస్తామన్నారు. మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్ మాట్లాడుతూ అడవులు బాగుంటేనే మనుషులతో పాటు అన్ని రకాల జంతువులు తమ జీవవైవిధ్యాన్ని కొనసాగిస్తూ మనుగడ సాధించగలరని అన్నారు. ఈ సందర్భంగా నీల్వాయి రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు. అటవీ ప్రాంతంలో వివిధ రకాల విత్తనాలతో విత్తన బంతులను వెదజల్లారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పి.వెంకటేష్, న్యాయవాది నటేశ్వర్, కళాకారుడు రాజేంద్రప్రసాద్, రిటైర్డ్ ఎంఈఓ దుర్గం రాజేశం గౌడ్, ప్రకృతి మిత్ర సభ్యులు మోతే శరత్ చంద్ర, ఎస్. రాజశేఖర్, అటవీశాఖ, ఆశా కార్యకర్తలు, రైతులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలు

-భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డిపేట మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతి పత్రం

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 20 :** భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలు అదేవిధంగా జరుగుతున్న ఆలస్యం జాప్యం వలన రైతులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని దానితోపాటు తరుగు పేరుతో రైస్ మిల్లు పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారని రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని కాబట్టి వెంటనే వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని స్థానిక ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ



కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు దాసరి గణేష్ కృష్ణ హరి మల్లారపు మహేష్ రంజిత్ సంజీవరెడ్డి యాదగిరి కిరణ్ నాయక్ తిరుపతి ప్రకాష్ సురేష్ నాయక్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ఆలయంలో వేలం వివరాలు



**చురకలు విలేకరి, మల్యాల, మే 20 :** కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో పనికి రాని సామగ్రి ఆగు అల్యూమినియం ను ఉప్పుల సమ్మయ్య కిలో కు రూ.240 చొప్పున, ఇనుప సామగ్రి అనుముల కనకయ్య కిలోకు రూ 26.50 చొప్పున కైవసం చేసుకొన్నారు. పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులు సమర్పించిన ముడుపులు లెక్కింపు చేయగా రూ. 2లక్షల,93 వెయిల,972 రూపాయలు ఆదాయం చేకూరింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్.అంజనారెడ్డి, ఏఈఓ హరిహరానాథ్, సూపరిండెంట్ సునీల్,చంద్రశేఖర్ టెంపుల్ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్, రామేశ్వర రావు, శ్రీనివాస్, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ అనూష తదితరులున్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు విలేకరి, మల్యాల, మే 20 :** మల్యాల మండల బిజెపి మాజీ అధ్యక్షుడు శ్రవన్‌రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా,వారి కుటుంబాన్ని బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎమ్మెల్యే వెంట సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెవుల మద్ది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్,వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు తదితరులున్నారు.

## పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభలో సీపీఎం నేతల డిమాండ్



**చురకలు ప్రతినిధి కోరుట్ల మే,20 :** పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా కోరుట్లలో నిర్వహించిన సభలో సీపీఎం నాయకులు ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు పేదలకు ఇండ్ల స్థలాల కేటాయింపుపై ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన భూపోరాటాల ఫలితంగానే కోరుట్ల పట్టణంలోని సెంగెం రోడ్డుకు సమీపంలోని సర్వే నెంబర్ 923లో ఉన్న ప్రభుత్వ భూమిలో ప్రస్తుతం నవోదయ పాఠశాల నిర్మాణం చేపట్టబడుతోందని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు లెల్లెల బాలకృష్ణ తెలిపారు. రాజకీయ అవినీతి బ్రోకర్లు, రియల్ ఎస్టేట్ దళారులు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నారని ఆరోపించిన ఆయన భూమిలేని నిరుపేదలకు అదే ప్రాంతంలో ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో ఆర్డీవో సర్వే నిర్వహించి 804 మంది లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసి ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.ప్రతి కుటుంబానికి 120 గజాల ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.6 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఉద్యమాల కారణంగా సీపీఎం నాయకులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించినా, పేదల హక్కుల కోసం పోరాటం ఆగదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ తిరుపతి నాయక్, కెవిపిఎస్ నాయకులు గుమ్మడి రమేష్, ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రజియా సుల్తానా పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వ చేసేందుకు గోదాంలను సిద్ధం చేయాలి

**-ధాన్యం తరలించేందుకు వాహనాలు, లోడింగ్, అన్ లోడింగ్‌కు హమాలీల సంఖ్యను ఇంకా పెంచాలి**
**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-ధాన్యం కొనుగోలు ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**



**చురకలు ప్రతినిధి సిరిసిల్ల, మే 20** : ధాన్యం నిల్వ చేసేందుకు జిల్లాలో అందుబాటులో ఉన్న గోదాంలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం సేకరణ, గోదాంల వినియోగం, తూకంవేసిన బస్తాల తరలింపు, వాహనాలు,హమాలీల సంఖ్య పెంపు, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం, సన్న రకాల సాగుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం, తదితర అంశాలపై బుధవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, వ్యవసాయ,తదితర శాఖల అధికారుల తో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగుతుందని, చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని, రైతులకు క్షేత్ర స్థాయిలో భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు .ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజువారీగా సేకరణలో పురోగతి పెంచడంపై దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న గోదాంలను వినియోగం లోకి తీసుకువచ్చి,ధాన్యం నిల్వ చేసేందు కు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను వాహనాల ద్వారా తరలించడం,దీని కోసం సరిపడా వాహనాలు సమకూర్చే లా సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ల కు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. హమాలీల సంఖ్యను మరింత పెంచి ధాన్యం లోడింగ్, మిల్లులు, అపరల్ పార్కులో అన్ లోడింగ్ చేయడంలో వేగం పెంచాలని ఆదేశించారు.రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు.సన్న రకం వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, వచ్చే సీజన్ లో రైతులు సన్న రకం వరి సాగు చేసేలా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో అవగాహన, విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. అకాల వర్షాలు పడితే ఇబ్బందులు కలగకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, త్వరితగతిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

# అక్రమాలకు పాల్పడితే మిల్లు సీజ్ పోలీస్ కేసు నమోదు చేస్తాం

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**చురకలు ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి, మే 20** : ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రైస్ మిల్లులను సీజ్ చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌లతో కలిసి గణపురంలోని లక్ష్మి గణపతిరైస్ మిల్,భూపాలపల్లి మండలం గొర్లవేడు లోని వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం దిగుమతి జరుగుతున్నప్పటికీ రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంటా పూర్తయ్యిన వెంటనే రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వాలని,ఆలస్యం ఎందుకు జరుగుతోందని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ట్రక్ షీట్‌లు ఇవ్వకుండా ధాన్యాన్ని మిల్లులకు తరలించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ముంచరాదని,ఇటువంటి చర్యల వల్ల జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టమని,మిల్లులను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగేవిధంగా పనిచేస్తే పూర్తి సహకారం ఉంటుందని,కానీ అక్రమాలను సహించబోమని తెలిపారు. గత ఎనిమిదేళ్లుగా జరుగుతున్న దోపిడీ పద్ధతులు ఇకపై కొనసాగకుండా తక్షణమే సరిచేసుకోవాలని సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వడం తప్పనిసరి చేయాలని, దీనిపై జిల్లా యంత్రాంగం పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. వర్షాలు వస్తే రైతులు ఇబ్బందులు పడతారని మిల్లర్లు హమాలిని పెంచి దిగుమతి వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్,జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డీఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చిచ్చు రేపిన " జిలేబి "

**-మైనారిటీ జిల్లా అధ్యక్షునిపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని భూతుపురాణం**
**-డిసిసి అధ్యక్షుని సాక్షిగా నేతల వాగ్వి వాదం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 20** : ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇందిరమ్మ ఇంటి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో జిలేబి (మిఠాయి) పంచుతుండగా ఒక్కసారిగా తీవ్ర వివాదానికి దారి తీసింది ఇరువురి నేతల మధ్య తీవ్ర మాటల యుద్ధం చెలరేగడంతో డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ జోక్యం చేసుకోవడంతో వివాదం ఎట్టకేలకు సద్దుమణిగింది వివరాల్లోకి వెళితే ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి డిసి సి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ తో పాటు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు గృహప్రవేశ అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వివిధ పార్టీ హోదాల్లో ఉన్న నాయకుల పేర్లను ప్రస్తావిస్తూ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్ పేరును ఉద్దేశపూర్వకంగా ప్రస్తావించలేదు కాగా కార్యక్రమం అనంతరం మండల అధ్యక్షులు సద్దిలక్ష్మారెడ్డి అక్కడ నాయకులకు కార్యకర్తలకు మిఠాయి పంచుతూ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సాహెబ్ వద్దకు వెళ్ళి స్వీటు తీసుకోమ్మని అంటూ దగ్గరికి వెళ్ళగా అప్పటికే ఊగిపోతున్న సాహెబ్ కార్యకర్తల సమక్షంలో బాటంగా ఇరువురు తీవ్రంగా విమర్శించుకున్నారు దీంతో ఒక్కసారిగా ఇరువురి మధ్య దూషణాల పర్వం కొనసాగింది. మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి మైనార్టీ జిల్లా అధ్యక్షుడు సాహెబ్ పై బూతు పురాణాన్ని కొనసాగించారు,దీంతో అక్కడే ఉన్న డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అసహనం వ్యక్తం చేశారు. జిల్లాలో జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి రెండు వర్గాలుగా కొనసాగుతున్నాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి పై చర్య తీసుకోవాలని జిల్లా, రాష్ట్ర కమిటీలకు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్ ఫిర్యాదు చేయనున్నట్లు తెలిసింది.

## ఔన్,,,, వారిద్దరు మేజర్లు ఇష్టపడ్డారు,,,,
# ప్రేమించుకొని పెళ్ళిచేసుకున్నారు





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 20** : రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన వంగల రాజు (28)అనే యువకుడు ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన మిరుదొడ్డి వెన్నెల (22) అనే యువతి ఔన్,,,,,గత నాలుగు సంవత్సరాలనుండి ప్రేమించుకున్నారు మేజర్లు కావడంతో బుధవారం బల్కంపేట ఎల్లమ్మ గుడిలో హిందూ సాంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్నారు. కులాలు వేరు కావడంతో అమ్మాయి తండ్రి దేవయ్య తల్లి రేణుక పెళ్లికి నిరాకరించడంతో హైదరాబాద్ లోని బల్కంపేట ఎల్లమ్మ టెంపుల్ లోని ఆర్య సమాజ్‌లో అబ్బాయి తల్లి బాలమణి బంధుమిత్రుల సమక్షంలో హిందూ సంప్రదాయం ప్రకారం బుధవారం పెళ్లి చేసుకున్నారు. తాము ఇరువురము ఇష్ట పూర్వకంగానే ప్రేమ పెళ్లి చేసుకున్నామని సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్ర చారిని ఎల్లారెడ్డి పేట సిఐ వెంకటేష్‌ను రక్షణ కల్పించాలని ప్రేమజంట కలిసి మొరపెట్టుకున్నారు.

## మంచిర్యాల జిల్లా తైక్వాండో
# క్రీడాకారులకు పథకాలు



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 20** : గద్వాల్ పట్టణంలో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (టి ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ నిర్వహించిన 16వ జాతీయ ఛాంపియన్షిప్ లో మంచిర్యాల జిల్లా తైక్వాండో క్రీడాకారులు జి. విజయచంద్ర ప్రసాద్, ఎస్నిక, శ్రేయాన్స్, లాస్య శ్రీ, శ్రీనిత్ సాయి, వేణుగోపాల్, సంజు, ప్రమోద్ కుమార్, ప్రభుదేవా, రిషి పాల్, ప్రణయ విద్య బంగారు పథకాలు సాధించారు. హేమంత్, హర్షణ్, అక్షిత్, అచ్యుత్, అకిరా నందన్, ఆద్యాన్, సంజయ్, కార్తికేయ రజిత పథకాలు సాధించారు. మహా యాత్రి, రామ్ చరణ్ తేజ్, ఆర్యన్, మాన్విత్, సాజన్, హర్షవర్ధన్, అభినయ వర్మ, భాను శ్రీ వర్మ, ఆశ్రిత్ లు కాంస్య పతకాలు సాధించారు. క్రీడాకారులను, శిక్షకులు శని గారపు ప్రభుదేవా, జంగ పల్లి అజయ్, కామిండ్ల సుధాకర్ లను బుధవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్, రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ టెక్నికల్ కమిటీ చైర్మన్ జి .వెంకటస్వామి, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు బుచ్చి రామారావు, రబ్బి అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ పులియాల రవికుమార్, రాష్ట్ర అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆనంద్, ఆసిఫాబాద్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు గజేంద్ర యాదవ్, ఉమ్మడి జిల్లా ట్రెజరర్ సుధాకర్, వికే స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ చక్రపాణి, అధ్యక్ష కార్యదర్శులు షఫీ, రాజ్ మహమ్మద్ లు అభినందించారు.

